క్లుప్తంగా

కోల్డ్ స్టోరేజ్ కోసం సీఎంకు వినతి



కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని సీఎంకు వినతిపత్రం అందిస్తున్న చైర్ పర్సన్ సుజాత

కదిరి అర్బన్: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో కోల్డ్ స్టోరేజ్‌ను ఏర్పాటు చేయాలని ఆదివారం పులివెందులలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కదిరి మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ సుజాత, భర్త మాజీ సర్పంచ్ ఇంద్రప్రసాద్‌రెడ్డి కోరారు. ఇక్కడ కోల్డ్ స్టోరేజ్ లేక రైతులు, చిరువ్యాపారులు పడుతున్న ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీరామిరెడ్డితో పలువురు పాల్గొన్నారు.

రేపు ఇంటింటా ప్రచారం

ధర్మవరం రూరల్: కనంపల్లి, పోతులనాగేపల్లి, సీసీ కొత్తకోట, నిమ్మలకుంట, మోటుమర్ల, కత్తేవారికొట్టాల గ్రామాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నట్లు నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి సోమవారం తెలిపారు.

ఎస్‌ఐగా ఎంపికైన లహరికి సన్మానం



లహరిని సన్మానిస్తున్న దృశ్యం

ముదిగుబ్బ: ఇటీవల ఎస్‌ఐగా ఎంపికైన ముదిగుబ్బకు చెందిన గాండ్ల చెగిచెర్ల లహరిని ఉమ్మడి అనంతపురం జిల్లా గాండ్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో చింతకుంట రామయ్య, చెన్నంపల్లి లక్ష్మీనరసయ్య, పార్నపల్లి రవి, రామాంజనేయులు, శ్రీనివాసులు, ముదిగుబ్బ గాండ్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

అమడగూరు: గాజులపల్లి సమీపంలోని మాతృశ్రీ వృద్ధాశ్రమానికి కదిరికి చెందిన ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతికి నిత్యావసరాలు సోమవారం అందజేశారు. సభ్యులు ఆత్మరెడ్డి, శివారెడ్డి, నరసింహారెడ్డి, పవన్, ధనుంజయరావు, వెంకటరాయుడు, షేక్షావలి, పారేసు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

నివాళి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి


కనగానపల్లి: బాలేపాళ్యం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి కుమారుడు వంశీనాథ్‌రెడ్డి (26) అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోమవారం గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటరామిరెడ్డి, శాంతకుమారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు ఆడుదాం-ఆంధ్రా పోటీలు

కదిరి అర్బన్: ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు మంగళవారం ప్రారంభం కానున్నట్లు ఎంపీడీఓ అంజనప్ప ఓ ప్రకటనలో తెలిపా రు. ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి ఈ పోటీలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

నల్లచెరువు: మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ శకుంతల, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ హైదర్‌వలి ఓ ప్రకటనలో తెలిపారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామ వలంటీర్లు

కదిరిటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామ వలంటీర్లకు గౌరవ వేతనం రూ.750 పెంచడంతో కదిరికి చెందిన వలంటీర్లు సోమవారం పట్టణంలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

క్రీస్తు జననం.. శాంతికి సందేశం

- క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి



ధర్మవరంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



యేసు పాటలకు డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు



నల్లచెరువు: సీఎస్‌ఐ చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి



గాండ్లపెంటలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు





బత్తలపల్లిలో రివైవల్ చర్చి, క్రీస్తు చర్చిలో సందేశం ఇస్తున్న పాస్టర్లు రూపా సుహాసిని, పాల్‌రాజన్



బత్తలపల్లి రివైవల్ చర్చిలో నాటక ప్రదర్శన



బత్తలపల్లి రివైవల్ చర్చి ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



బత్తలపల్లిలో ప్రార్థనల్లో పాల్గొన్న ప్రజలు

కదిరి: ఏసుక్రీస్తు బోధనలు అందరినీ సన్మార్గంలో నడిపిస్తాయని, ఏసు ప్రభువు జననం శాంతికి సందేశమని కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే పట్టణంలోని సీఅండ్‌ఐజీ ఇమ్మానుయేలు తెలుగు చర్చి, సైదాపురంలోని జోర్డాన్ బ్లెస్సింగ్ చర్చి, నల్లచెరువు మండల కేంద్రంలోని సీఎస్‌ఐజీ చర్చిలకు వెళ్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల క్షమాగుణం ఉండాలని జీసస్ బోధనల్లో తెలియజేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరి దీవెనలు ఉండాలని ఆయన కోరారు. క్రైస్తవులందరికీ ఎమ్మెల్యే ప్రతి చర్చిలోనూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు సాదిక్, ప్రణీత్‌రెడ్డి, కౌన్సిలర్లు ఇస్మాయిల్, మహమ్మద్, పిచ్చిలి శంకర్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

మార్మోగిన ఏసయ్య నినాదం: కదిరితోపాటు పరిసర మండలాల్లోని క్రైస్తవ ప్రార్థన మందిరాలను విద్యుత్‌దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. అన్ని ప్రధాన చర్చిలలో తెల్లవారు జామున 5 గంటలకే తొలి ఆరాధనతో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి.

బత్తలపల్లి: మండలంలోని అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని చర్చి ఆఫ్ క్రీస్టులో పాల్‌రాజన్, ఎల్‌ఈఎఫ్ చర్చిలో పాల్, భక్తిసింగ్ చర్చిలో చంద్రరాజ్, ఇమానుయల్ చర్చిలో సుదర్శన్, బేతనీయ ప్రార్థనా మందరంలో ప్రతాప్, రివైవల్ చర్చిలో రూపాసుహాసిణి, ఇందిరమ్మ కాలనీలోని డేనియల్, విజయ్‌కుమార్ ఫాస్టర్లు సందేశం ఇచ్చారు. గుమ్మళ్లకుంట, తంబాపురం, సంగాల, నెత్తివారంపల్లి, ముష్టూరు, సంజీవపురం, మాల్యవంతం తదితర గ్రామాల్లోనూ వేడుకలు నిర్వహించారు. ఆర్డీటీ ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకలు జరిపారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అమడగూరు : మండలంలోని చర్చిల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న అమడగూరు, వెంకటనారాయణపల్లి క్రాస్, మలకవారిపల్లి గ్రామాలలోని చర్చిల్లో వేడుకలను నిర్వహించారు. ఫాస్టర్ సీమాన్ మాట్లాడారు.

నల్లచెరువు: మండల కేంద్రంలోని సీఎస్‌ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ హైదర్‌వలి, సర్పంచ్ పంచరత్నమ్మ, డైరెక్టర్ ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, సచివాలయ కన్వీనర్ డాక్టర్ శంకర్, మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, సానే హరినాథ్‌రెడ్డి, గోవిందురెడ్డి, నాసు నరసింహులు, వెంకటరెడ్డి, నాగభూషణ, మల్లిరెడ్డి, పాస్టర్ జాషువా పాల్గొన్నారు.

తలుపుల: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు జరిపారు. యహోవా ఈరే ప్రార్థనా మందిరంలో ఫాస్టర్ శ్యామరాజ్, జెర్మియా పాల్ ఆధ్వర్యంలో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఎన్‌పీకుంట: మండల కేంద్రంలోని షాలోమ్ ప్రార్థనా మందిరం, టీఎస్‌పల్లి, జౌకల, వెలిచలమల, వంగడ్డపల్లి, ఎదురుదోన గ్రామాలలోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు జరిపారు. పాస్టర్లు సి.లక్ష్మయ్య , ఎడ్వర్డ్ శాంతి సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో బ్రదర్ జయచంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: మండల కేంద్రంలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. బిలీవర్స్ ఈస్టర్న్ చర్చిలో ఫాదర్ డీ.సుధాకర్ బాబు భక్తులతో కలిసి కేక్ కట్ చేశారు.

తాడిమర్రి: మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. తాడిమర్రి, పిన్నదరి, నిడిగల్లు, దాడితోట, మరవపల్లి, మద్దులచెర్వు, ఎం.అగ్రహారం తదితర గ్రామాల్లో క్రైస్తవులు పండుగ జరుపుకున్నారు. స్థానిక సీఎస్‌ఐ చర్చిలో పాదర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. కార్యక్రమంలో క్రైస్తవులు పెద్దఓబిలేసు, చిన్న ఓబిలేసు, గంగాధర్, మోషా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల కేంద్రంలోని మన్నా చర్చిలో క్రిస్మస్ వేడుకలు జరిపారు. ఏసుక్రీస్తు కరుణామయుడని ఫాస్టర్ శామ్యూల్ తెలిపారు.

తనకల్లు: మండల కేంద్రంతో పాటు కొక్కంటి క్రాస్, చీకటిమానిపల్లి, బొంతలపల్లి, ఈతోడు తదితర గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించా రు. చర్చి పాదర్లు సురేష్, నరసింహులు పాల్గొన్నారు.

కనగానపల్లి: మండలంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీఎస్ కోట ఆర్‌సీఎం చర్చిలో కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకొన్నారు. ఫాదర్ తంబి జోసఫ్ ఏసుప్రభు బోధనలు వివరించారు. సాయంత్రం చర్చి ఆవరణలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని పలు చర్చిలలో సోమవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మార్కెట్‌వీధిలోని సీఎస్‌ఐ చర్చి, రైల్వేక్వార్టర్స్‌లోని ఆంధ్రా చర్చి, లక్ష్మీచెన్నకేశవపురంలోని హోలిలైట్ చర్చి, రాజేంద్రనగర్‌లోని చర్చి, దుర్గానగర్‌లోని ఎల్‌ఈఎఫ్ చర్చి, నెహ్రూనగర్‌లోని షాలేము ప్రార్థన మందిరం, జోగోనికుంటలోని షిలోహు ఆరాధన మందిరంలో కౌన్సిలర్లు గోరకాటి పురుషోత్తంరెడ్డి, మారుతి, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు బాలిరెడ్డి కేక్ కట్ చేసి, సంబరాలు చేశారు. పీఆర్‌టీవీధిలోని చర్చి, కొత్తపేటలోని చర్చి, లక్ష్మీనగర్‌లోని బేతేలు బాప్టిస్ట్ చర్చిలలో ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శ్రీసాయి డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ చాంద్ బాషా, ప్రిన్సిపాల్ ఫణికుమార్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

ముదిగుబ్బ: మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు జరుపుకున్నారు. పాతూరులోని ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో పాస్టర్ కోటేష్ పాల్, చెలిమి బావి వీధిలో మన్నా ప్రార్థన మందిరం పాస్టర్ డేవిడ్, జేకేపల్లి, ఉప్పలపాడు, ఎనుములవారిపల్లి చర్చిల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు.



తాడిమర్రి సీఎస్‌ఐ చర్చిలో చిన్నారులతో కేక్ కట్ చేయిస్తున్న పాదర్



తలుపులలో ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు



ఎన్‌పీకుంటలో ప్రార్థనలో పాల్గొన్న భక్తులు



ముదిగుబ్బలో ఏసు సందేశం ఇస్తున్న పాస్టర్



తలుపులలో యహోవా ఈరే ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు



ఎన్‌పీకుంటలో క్రిస్మస్ ప్రాముఖ్యతను తెలియజేస్తున్న పాస్టర్ ఎడ్వర్డ్



నల్లమాడలో బిలీవర్స్ ఈస్టర్న్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఫాదర్ సుధాకర్‌బాబు



కనగానపల్లిలో ఏసుప్రభు బోధనలు వినిపిస్తున్న ఫాదర్ తంబి జోసఫ్

మండలానికి చేరిన అయోధ్య అక్షింతలు

అమడగూరు: అయోధ్య శ్రీరామ ఆలయ అక్షింతలు సోమవారం మండలానికి చేరాయి. ఈసందర్భంగా చౌడేశ్వరి ఆలయంలో అయోధ్య అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని భజన బృందాలకూ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ నెల 30 వరకూ అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంటికీ అక్షింతలు పంపిణీ చేయనున్నట్లు భజన బృందాలు తెలియజేశాయి.

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్ర'

- పూర్తయిన ఏర్పాట్లు
- ఫిబ్రవరి 10 వరకు ఆటల పోటీలు

బత్తలపల్లి: యువత, విద్యార్థుల్లో ప్రతిభ ఉన్నా పేదరికానికి తోడు సరైన ప్రోత్సాహం లేక మరుగున పడుతుండేవారు. వసతులు లేక, మైదానాలు కరువై ఎందరో క్రీడాకారులు అవస్థలు పడుతుండేవారు. అలాంటి వారిలో ఉన్న సృజనాత్మకతను వెలుగులోకి తీసుకొచ్చి, రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రస్థానంలో నిలపాలని, క్రీడాకారులను ప్రపంచానికి పరిచయం చేయడానికి ప్రభుత్వం 'ఆడుదాం-ఆంధ్ర' పేరుతో క్రీడా పోటీలు నిర్వహించేందుకు శ్రీకారంచుట్టింది. మంగళవారం నుంచి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహిస్తోంది. క్రీడాపోటీల్లో పాల్గొనే వారి పేర్లు నమోదు ప్రక్రియ పూర్తయ్యింది.



బత్తలపల్లిలో క్రీడా సామగ్రిని గ్రామ కార్యదర్శులకు అందిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ (ఫైల్)

ఐదు రకాల క్రీడలు...

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఐదు రకాల కాంపిటీషన్ క్రీడాంశాలు ఉంటాయి. మూడు నాన్-కాంపిటీషన్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తారు. 15 ఏళ్లు పైబడిన బాల బాలికల నుంచి ఎవరైనా పోటీల్లో పాల్గొనొచ్చు. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, సంప్రదాయ క్రీడలు యోగా, టెన్నీకాయిట్, మారథాన్ పోటీలు నిర్వహిస్తారు. ఐదు దశల్లో ఈ పోటీలు నిర్వహిస్తారు.

విజేతలకు బహుమతులు ఇలా...

మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి విజేతలకు, నియోజకవర్గస్థాయి నుంచి జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందించనున్నారు.

ప్రోత్సాహక బహుమతులు ఇలా..

స్థానం	నియోజకవర్గం
ప్రథమ	రూ.20 వేలు
ద్వితీయ	రూ.10 వేలు
జిల్లా	రాష్ట్రస్థాయి
రూ.లక్ష	రూ.5 లక్షలు
రూ.50 వేలు	రూ.3 లక్షలు

పోటీలు జరిగే తేదీలు ఇవే..

గ్రామ, వార్డు సచివాలయాలు:
26-12-2023 నుంచి 09-01-2024 వరకు
మండల స్థాయి:
10-1-2024 నుంచి 23-01-2024 వరకు
నియోజకవర్గస్థాయి:
24-1-2024 నుంచి 30-01-2024 వరకు
జిల్లా స్థాయి:
31-01-2024 నుంచి 05-02-2024 వరకు
రాష్ట్ర స్థాయి:
06-2-2024 నుంచి 10-02-2024 వరకు

అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశాం

ఆడుదాం-ఆంధ్ర పోటీలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం. ఏ మైదానంలో ఏ ఆటల పోటీలను నిర్వహించాలో కూడా మ్యాప్ చేసి ఉంచాం. ప్రభుత్వం ఈ నెల 22వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. దీంతో మండల వ్యాప్తంగా 109 జట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అందులో పురుషులు 79 జట్లు, స్త్రీలు 30 జట్లు పోటీ పడనున్నారు. క్రీడాకారులు పోటీలకు జట్టును సిద్ధం చేసుకున్నారు. గ్రామ కార్యదర్శులు పర్యవేక్షించారు. పోటీలకు సిద్ధంగా ఉన్నారు.

– సాయిమనోహర్, ఎంపీడీఓ, బత్తలపల్లి

మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి



వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులర్పిస్తున్న నాయకులు

పుట్టపర్తి టౌన్: పట్టణంలో బీజేపీ కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి సోమవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి, అందరికీ పంచిపెట్టారు. కర్ణాటకనాగేపల్లి వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో బ్రెడ్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కత్తి రాజారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు, మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి సురేంద్రబాబు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అమడగూరు: మండలంలోని బీజేపీ నాయకులు మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. చౌడేశ్వరి కల్యాణమండపం వద్ద వాజ్‌పేయి చిత్రపటాన్ని ఉంచి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్రారెడ్డి, శ్రీనివాసులు, రఘునాథరెడ్డి, సుబ్బిరెడ్డి, రాము, గంగులప్ప, ఉత్తప్ప పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కదిరి: ఏపీపీఎస్సీ సభ్యుడు డా.జీవీ సుధాకర్‌రెడ్డి స్వగృహంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ – 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. అంబేడ్కర్ ఆశయాలను ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుస్తూ తన పాలనలో అణగారిన వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని ఎస్కేయూ రిజిస్ట్రార్ లక్ష్మయ్య తెలిపారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు నడుం బిగించాలని, దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ జగనన్న ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎస్కేయూ పాలక మండలి సభ్యుడు కొమ్ము భాస్కర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు సీవీ కృష్ణమూర్తి, ఆర్టీసీ ఉద్యోగులు హరిమోహన్, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నూతన సంవత్సరం క్యాలెండర్లు పంపిణీ

ముదిగుబ్బ: మండల కేంద్రంలో గాండ్ల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లు సోమవారం పంపిణీ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు చింతకుంట రామయ్య, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ చెన్నంపల్లి లక్ష్మీనరసమయ్య, రవి, రామాంజనేయులు, కారమప్ప గారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని బైక్ ర్యాలీ

కదిరి టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆర్‌అండ్‌బీ బంగ్లా మీదుగా అంబేడ్కర్ సర్కిల్, ఇందిరాగాంధీ సర్కిల్, జీవిమాను సర్కిల్, ఇక్బాల్ రోడ్డు హిందూపురం క్రాస్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు సోమవారం బైక్ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్, తిరుపాలు, బాలకృష్ణ, సీఐటీయూ నాయకులు జగన్ మోహన్, నారాయణ,ఫైరోజ్ పాల్గొన్నారు.

కుమ్మరవాండ్లపల్లిలో నీటి సమస్య పరిష్కారం

కదిరి అర్బన్: మండలంలోని కుమ్మరవాండ్లపల్లిలో నెలకొన్న తాగునీటి సమస్యను ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ శాంతాబాయి సోమవారం పరిష్కరించారు. బోరు మోటారు మరమ్మతుకు గురవడంతో నీటి సమస్య తలెత్తింది.వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

ధర్మవరం అర్బన్: కాంగ్రెస్‌పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా ఎంపికైన రంగన అశ్వర్థనారాయణను రాష్ట్ర నాయకులు సన్మానించారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో రంగన అశ్వర్థనారాయణను సత్కరించారు. కర్ణాటక రాష్ట్రం మాజీ చేనేత అధ్యక్షుడు, ఓబీసీ ఉపాధ్యక్షుడు, నేషనల్ వీవర్స్ లీడర్ నారాయణశెట్టి కర్ణాటక నుంచి వచ్చి చేనేత రంగానికి చెందిన రంగన అశ్వర్థనారాయణ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు అయినందుకు సత్కరించారు.